ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకం : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎమ్ఈ) ద్వారా సూక్ష్మ తరహా ఆహార శుద్ధి పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జరిగిన పీఎంఎఫ్ఎమ్ఈ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సూక్ష్మ తరహా ఆహార శుద్ధి పరిశ్రమలు ఏర్పాటుకు, స్థాపించిన పరిశ్రమలకు ఆర్థిక, సాంకేతిక తోడ్పాటుకు పీఎంఎఫ్ఎమ్ఈ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ప్రాజెక్టు వ్యయంలో పదిశాతం పెట్టుబడి పెడితే 90 శాతం బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కల్పించటంతో పాటు, రుణంలో 35శాతం ప్రభుత్వ సబ్సిడీ ఇస్తుందన్నారు. వ్యక్తిగత ప్రాజెక్టులకు రూ.10 లక్షల వరకు, ఎఫ్‌పీఓలు ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. జిల్లాలో డిమాండ్ ఉన్న సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుపై రైతుభరోసా కేంద్రాల ద్వారా, పట్టణాల్లో మెప్మా, గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్డీఏ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో పాటు, దరఖాస్తు చేసే విధానంపై ఉద్యాన శాఖ అధికారులు వివరించాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు బ్యాంకుల ద్వారా సత్వరమే రుణాలు మంజూరయ్యేలా ఉద్యాన శాఖ అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజరును సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి సుజాత, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ జెడీ జేపీ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజరు మహిపాల్ రెడ్డి, నాబార్డు డీడీఎం జీ శరత్ బాబు, మెప్మా పీడీ వెంకటనారాయణ, శ్రేష్ఠ డైరెక్టర్ సాంబిరెడ్డి, ఢీఆర్పీఓలు, అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ నాగుర్ బాషాకు 'భూషణ్ పురస్కార్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగుర్ బాషా ఏపీ నుంచి తొలిసారిగా 'భూషణ్ పురస్కార్' అవార్డును అందుకున్నారు. శనివారం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి డాక్టర్ నాగుర్ బాషాకు అభినందనలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ నెల 21న హైదరాబాద్‌లో గ్లోబల్ స్కాలర్స్ ఫౌండే షన్ నిర్వహించిన సమావేశంలో పద్మశ్రీ డాక్టర్ సాయి బాబా గౌడ్ చేతుల మీదుగా నాగూర్ బాషా ఈ అవార్డును అందుకున్నారు. రోగు లకు ఉత్తమ సేవలు అందించినందుకు ఫౌండేషన్ ఈ అవార్డును ప్రక టించిందని, రాబోయే రోజుల్లో మరింతగా సేవలు అందించాలని ఆమె ఆకాక్షించారు.

నేడు వైద్య శిబిరం

విశాలాంధ్ర-తాడేపల్లి: ఈ నెల 28 తేదిన ఆదివారం ఎంటిఎంసి పరిధిలోని తాడేపల్లి ఉండవల్లి సెంటర్ వంశీ టాలెంట్ స్కూల్ నందు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పల్లెటూరి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ జొన్నా రాజేష్ శనివారం తాడేపల్లి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఆదివారం ఉదయం 8:00 గంటల నుండి 12 వరకు జరిగుతుందని తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్‌లో పాల్గొన్న వారికి హెల్త్ కార్డ్స్ ఇస్తామని వీటిని ఉపయోగించుకొని కన్సల్టేషన్ ఫీజు లేకుండా డాక్టర్స్‌ని 15 రోజులలోపు సంప్రదించవచ్చని అన్నారు. ఈ మెడికల్ క్యాంప్‌ను మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా మట్టి తరలింపు

విశాలాంధ్ర-పొన్నూరు: ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వా నికి భారీగా ఆదాయం గండి కొడుతు మట్టి మాఫియా అవతారం మెత్తిన గ్రామస్థాయి నాయకుల ఉద్ధాంతం పొన్నూరు మండలంలో బట్టబయలైంది. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా మట్టిని ఎల్లలు దాటిస్తు అక్రమార్జన గడిస్తున్నారు. పొన్నూరు మండలంలో కొందరు గ్రామస్థాయి నాయ కులు నండూరు, జడవల్లి, వడ్డీముక్కల కొండమూది గ్రామాలలో మట్టి డంప్ యార్డులు ఏర్పాటు చేసుకొని తరలిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారుల అండదండలతో ఎవరి వాటాలు వారికి అందిస్తూ వ్యాపా రాన్ని నిరాటకంగా సాగిస్తున్నారు. పెద్దపెద్ద వాహనాలు, ట్రాక్టర్లు గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రధాన రహదారుల్లో తరలిస్తూ ప్రజల ప్రాణానికి ముప్పు తెచ్చే విధంగా అతివేగంతో మట్టిని తరలిస్తున్నారు. మట్టి తరలింపు వాహనాల దాటికి రోడ్లు చిత్రమైపోవటం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చే విధంగా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధిగా కిరణ్ కుమార్

విశాలాంధ్ర-తాడేపల్లి: జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలోని రాధ రంగా నగర్‌కు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి శివ నాగేంద్రం కుమారుడు దాసరి కిరణ్ కుమార్‌ను నియమిస్తూ ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉత్తర్వులు జారీ చేశారు. కిరణ్ కుమార్ పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందిస్తున్నారు. పలువురు జనసేన నాయకులు ఆయన్ను అభినందించారు.

జీజీహెచ్‌కు 'ఎల్ఈడీ ఫొటోగ్రఫీ' అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రికి జియోటెక్ హెల్త్ కేర్ ఇండియా నిర్వాహకులు సుంకర గోపికృష్ణ ఎల్ఈడి ఫోటోగ్రఫీ యూనిట్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతికి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ పిల్లలు పుట్టిన సమయంలో కొంతమందికి జాండిస్ వస్తాయని, ఈ పరికరం ద్వారా ముందుగా జాండిస్‌ను గుర్తించి చికిత్స చేయవచ్చని తెలిపారు. ఈ యూనిట్ విలువ సుమారు రూ.25 వేలకు పైగా ఉంటుందన్నారు. ఈ పరికరాన్ని అందచేసిన గోపికృష్ణను డాక్టర్ ప్రభావతి అభినందించారు. ఈ కార్యక్రమంలో బయో మెడికల్ ఇంజినీర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడేపల్లి: కృష్ణానదిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గత శుక్రవారం మృతి చెందిన తాడేపల్లి పట్టణం డోలాస్ నగర్‌కు చెందిన దేరాంగుల శివశంకర్, దేరాంగుల కృష్ణయ్యల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి చెరోక రూ.25 వేలు చొప్పున ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకులు ద్వారా శనివారం అందజేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి పట్టణ వైసీపీ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి: జంగాల

విశాలాంధ్ర-తెనాలి : క్రీడలు మానసికంగా దృఢంగా ఉండడానికి తోడ్పడతాయని, విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సీపీఐ గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం తెనాలి వియస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాలలో కృష్ణ బలిజ, యువ సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలకు ఉన్న ప్రత్యేకతను విద్యార్థుల తల్లిదండ్రులు తెలుసుకోవాలని, తమ పిల్లలకు క్రీడల పట్ల ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. క్రీడలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల న్నారు. యువకులు ఉత్సాహంగా జిల్లా క్రికెట్ పోటీలను వారంరోజులు నిర్వహించడం అభినందనీయమన్నారు. పోటీలలో టీంలు పాల్గొనడం ఎండను కూడా లెక్క చేయకుండా కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమన్నారు. క్రీడాకారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. అధ్యక్షత వహించిన కృష్ణ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోలా అశోక్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో యువత జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని ఎంతో కష్టపడి ఆడుతున్నారని చెప్పారు. నిర్వాహకులు కూడా అన్ని సదుపాయాలను కల్పించారని చెప్పారు. ఈ పోటీలలో మొదటి బహుమతి రూ.11వేలు, రన్నరప్‌కి రూ.5వేలు బహుమతులను ప్రకటించారు. పోటీలలో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి క్రికెట్ కిట్టు అందజేస్తామన్నారు. పోటీలు నిర్వహిస్తున్న సంఘ పెద్దలకు, నిర్వాహకులకు, యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు బొల్లిముంత కృష్ణ, నియోజక వర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, కొల్లిపర మండల కార్యదర్శి తుంగ బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాయపాలెంలో 26 మందికి ఇళ్ల పట్టాలు

విశాలాంధ్ర-మంగళగిరి : సీఆర్‌డీఏ పరిధిలోని కృష్ణాయపాలెం లేఔట్ నందు పెనుమాక 1,2 సచివాలయాల పరిధిలో శనివారం 261 మంది లబ్ధిదారులకు కృష్ణాయపాలెంలో ఉన్న 26 మంది లబ్ధిదారులకు జాయింట్ కలెక్టర్ పర్య వేక్షణలో ఎమ్మెల్యే ఆర్కే ఇళ్ళ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష మేరకు పేద ప్రజల కల సహకారం చేసే దిశగా న్యాయస్థానాలు కూడా అండగా నిలబడ్డాయన్నారు. రాజధాని ప్రాంతంలో సుమారు 23,000 మందికి ఇళ్ల స్థలాలు, సుమారు 2000 మందికి టిడ్కో గృహాలను అందజేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 20 రోజుల్లో ఇళ్ల పట్టాలు పంపిణీ పూర్తి చేసి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శంకుస్థాపనలు ప్రారంభిస్తామని తెలిపారు.

దేశ అభివృద్ధికి నెహ్రూ ఎనలేని కృషి

విశాలాంధ్ర-మంగళగిరి : భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా మంగళ గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యా లయం నందు నెహ్రూ చిత్రపటానికి మంగళగిరి నియోజక వర్గ పార్టీ ఇంచార్జీ షేక్ సలీం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూ చేసిన అనేక ప్రజా ప్రయోజనకంగా నిర్మించిన అనేక ప్రాజెక్టులను, వైద్య విద్య విధానాలు కోసం భారతదేశ అభివృధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొప్పకుల కృష్ణారావు చౌదరి, మేళ్ళ రత్నగోపాల్, సాంబశివరావు, మాణిక్యాల కృష్ణయ్యా, కూరగంటి చిక్కయ్య, తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు, బొట్టు రామారావు, కుక్కమళ్ళ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొలనుకొండ అమ్మాజీకి టిఫిన్ బండి అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధి ప్రాతూరూ గ్రామానికి చెందిన నిరుపేద మహిళ కొలనుకొండ అమ్మాజీ గ్రామంలో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా ఆమె చిరు వ్యాపారానికి సరియైన వసతి లేదన్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్కే వెంటనే స్పందించి ఆమెకు శనివారం తోపుడు బండిని అందజేశారు. తన చిరు వ్యాపారానికి ఆసరాగా నిలిచిన ఎమ్మెల్యే ఆర్కేకు అమ్మాజి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు సత్యనారాయణ రెడ్డి, ప్రాతురు కోటేసు, సంకురు మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

జేవీకే యూనిఫారం క్వాలిటీ కంట్రోల్ పరీక్షలు

విశాలాంధ్ర-పొన్నూరు : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి జగనన్న విద్యా కానుక (జెవికె)కిట్లు నిడుబ్రోలు జిల్లా పరిషత్ పాఠశాల స్టాక్ పాయింట్‌కు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో జెవికె కిట్లలో భాగంగా యూనిఫారం దుస్తుల క్వాలిటీ పరీక్షలను ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎఇ బి.సుబ్బారావు శనివారం స్టాక్ పాయింట్‌ను పరీక్షించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరు లోపు జేవికే కిట్లు పూర్తి స్థాయిలో పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. ఏపీఎం గోపి, సీఆర్పీలు సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలు

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నిడమర్రు, నవులూరు, పెనుమాకలో నిర్మితమైన టిడ్కో గృహాలకు సంబంధించి లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలను అందజేయనున్నారు. ఆయా కార్యక్రమాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలను అందజేయనున్నారు. నిడమర్రు టిడ్కో లబ్ధిదారులకు ఉదయం 7గంటలకు, నవులూరు టిడ్కో గృహ లబ్ధిదారులకు ఉదయం 9గంటలకు, పెనుమాక టిడ్కో గృహ లబ్ధిదారులకు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ఆర్కే గృహ మంజూరు పత్రాలను అందజేయనున్నారు. కావున టిడ్కో గృహాలు మంజూరైన లబ్ధిదారులు. సకాలంలో హాజరై ఎమ్మెల్యే ఆర్కే చేతుల మీదుగా గృహ మంజూరు పత్రాలను అందుకోవాలని అధికారులు కోరారు.

వాలంటీర్లుగా సేవలందించడం పూర్వజన్మ సుకృతం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల మహానాడు-2023లో వాలంటీర్లుగా సేవలందించడం పూర్వజన్మ సుకృతం అని ఆంధ్రప్రదేశ్ యువత నిరుద్యోగులకు భవిష్యత్ మీద భరోసా కల్పిస్తూ సైకో పాలనకు వ్యతిరేఖంగా మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ సమర శంఖారావం పూరించబోతుందని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు. రాజమహేంద్రవరం మహానాడులో గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో జిల్లాలో పలు చోట్ల నుండి వాలంటీర్లుగా సేవలందించేందుకు తెలుగుయువత తరలి వెళ్లారు. ఉగ్గిరాల మార్కండేయులు, కాటం అంజిరెడ్డి, సాదినేని గోపి, పూర్ణ, సాయి రామ్,రాము, ప్రసాద్, రామారావు,ధర్మేంద్ర,బుల్లా కుమార్, శివ తదితరులు పాల్గున్నారు.

హజ్ యాత్రికులకు సౌకర్యాల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా గన్నవరం ఎయిర్ పోర్టు ఎంబార్కేషన్ పాయింట్ నుంచి నేరుగా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు నంబూరు వద్ద గల మదరసాలో ఏర్పాటు చేసిన హజ్ క్యాంప్‌లో పూర్తి స్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ సెక్రటరీ ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ సెక్రటరీ ఇంతియాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి నంబూరు మదరసాలో ఏర్పాటు చేసిన హజ్ క్యాంప్‌లో ఏర్పాట్లపై హజ్ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్రం నుంచి తొలిసారిగా గన్నవరం ఎయిర్ పోర్టు ఎంబార్కేషన్ పాయింట్ నుంచి పవిత్ర హజ్ యాత్రకు యాత్రికులు వెళుతున్నందున ప్రయాణ తేదీకి 24 గంటల ముందుగానే వారు నంబూరు మదరసాలో ఏర్పాటు చేసిన హజ్ క్యాంపుకు చేరుకుంటారన్నారు. హజ్ యాత్ర 2023 జూన్ 7వ తేదీ నుంచి 2023 జూన్ 19 వరకు కొనసాగుతుందని, హజ్ క్యాంప్‌కు ప్రతిరోజు 150 నుంచి 200 వరకు ప్రయాణికులు వస్తుంటారని, క్యాంప్‌లో రక్షణ చర్యలు, మెడికల్ క్యాంప్, శానిటేషన్ సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. యాత్రికులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా యాత్రికుల యాత్ర సవ్యంగా సాగేలా అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలన్నారు. కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నంబూరు మదరసాలో ఏర్పాటు చేసిన హజ్ క్యాంప్‌లో రెవిన్యూ, పోలీస్, పంచాయితీ, ఆర్ అండ్ బీ, విద్యుత్ అధికారులు మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ అన్ని చర్యలు తీసుకోవాలన్నారు, హజ్ క్యాంప్‌ను పెదకాకాని తహశీల్దారు, ఎంపీడీవో నిరంతరం సందర్శించి సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీ హజ్ కమిటీ సీఈవో నవాబ్ ఖాదర్ సాబ్, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, మైనార్టీ వెల్ఫేర్ కమిషనరేట్ డీడీ మస్తాన్ వలీ, మైనార్టీ సంక్షేమ శాఖ అదికారి మహమ్మద్ ఘనీ, డీపీవో కేశవరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు తక్షణమే నెరవేర్చాలని, లేని పక్షంలో అక్టోబర్ నాటికి తమ పోరుబాటను ఉధృతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఏ) గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఏపీ జీఈఏ సంఘం నాయకులు ప్రత్తిపాడు తాలూకా యూనిట్ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరా హార దీక్షలు చేశారు. ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ తాను అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దు చేస్తానన్న మాట ప్రకారం వైఎస్ జగన్ సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ ులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1993 నవంబర్ 25కు ముందు విధుల్లో చేరిన ఎన్ఎంఆర్‌లను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ డిమాండ్లతో పాటు ఇతర డిమాండ్లు ప్రభుత్వం నెరవేర్చని పక్షంలో నవంబర్ 1వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలో ఏపీ జీఈఏ జిల్లా ట్రెజరర్ ప్రసాద్, గుంటూరు సిటీ సహాధ్యక్షులు పవన్, గుంటూరు సిటీ ఉపాధ్యక్షులు వజ్జా పెద రత్తయ్య, తాడికొండ అధ్యక్షులు సుబ్బారావు, ప్రత్తిపాడు తాలూకా అధ్యక్షులు చెన్నయ్య, కార్యదర్శి లాబాన్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు

విశాలాంధ్ర-తెనాలి : శాఖా గ్రంథాలయం లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు శనివారం కొనసాగాయి. గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి నేతృత్వంలో ఇన్నిరోజులుగా జరిగిన శిక్షణలో నేర్చుకున్న విషయాలను ప్రతిఒక్కరూ వివరించారు. జనవిజ్ఞాన సమితి కార్యకర్త షేక్ అబ్దుల్ హుస్సేన్ పాటలు, మాటలతో బాలబాలికలను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలబాలికలు ఈ వేసవి శిక్షణా శిబిరంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండాలన్నారు. తాము నేర్చుకున్న పాఠాలను ఇతరులకు నేర్పే స్థితిలో ఉన్నారని చెప్పారు. శిబిరాలు విద్యార్థులలోని సృజనాత్మకతను పెంచుతాయని, ప్రతి విద్యార్థికి గ్రంథ పఠనం నిత్యకృత్యము కావాలని అన్నారు. గ్రంథాలయ అధికారిణి రమాదేవి మాట్లాడుతూ ప్రతిరోజు క్రమం తప్పకుండా శిక్షణా శిబిరాలకు హాజరవ్వాలని కోరారు. విద్యార్థులకు జనవిజ్ఞాన సమితి కార్యకర్త షేక్ అబ్దుల్ హుస్సేన్ జాతీయ గీతాలలో శిక్షణ ఇచ్చారు. శికథలు చెప్పడం, చదివించడం, జాతీయ గీతాలు నేర్పించడం, చిత్రలేఖనం, ఇండోర్ గేమ్స్‌లలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 357 / 2022

Between :
Union Bank of India,(e-Andhra Bank), Kannavarithota Branch, Rep. by its Senior Manager, Kannavarithota, Guntur.
...APPLICANT
And
Ramisetty Lakshmi Prasanna, W/o. Subbarao & Others. ...DEFENDANTS

To:
D-1: Ramisetty Lakshmi Prasanna, W/o. Subbarao (Borrower).
D-2: Ramisetty Subbarao, S/o. Jagannadha Rao (Co-Borrower) both are R/o.Dr.No.8-12-11, Kondalaraopet, Narasaraopet, Guntur District-522601.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **09-06-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 1184 / 2022

Between :
Union Bank of India, (e-Andhra Bank), Brundavan Gardens Branch, Brundavan Gardens, Guntur, Rep. by its Chief Manager
...APPLICANT
And
M/s. Tile World, rep. by its Proprietor Vasepalli Ramakrishna Reddy & Others.
...DEFENDANTS

To:
D-1: M/s.Tile World, rep. by its Proprietor-Vasepalli Ramakrishna Reddy, S/o. Jaya Rami Reddy, R/o.Dr.No.6-4-121, Arundelpet, 4/5th lane, Guntur-522 002.
D-2: Vasepalli Ramakrishna Reddy, S/o.Jaya Rami Reddy, R/o.H.No.20-5-681/1, Mutyala Reddy Nagar, 4th lane, Guntur-522 007.
D-3: Vasepalli Vijaya Lakshmi, W/o. Ramakrishna Reddy.R/o.H.No.20-18-99, Flat No.102, Lakshmi Narasimha Enclave, Sampath Nagar, Main Road, Guntur-522 004.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **14-06-2023** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : స్థానిక లాలాపేటలో ఉన్న పద్మా వతి ఆండాళ్ సమేత శ్రీ వెంక టేశ్వ ర స్వామి వారి దేవస్థానం నందు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా సహ కారంతో ఆంజనేయ స్వామి, జగన్నాథ స్వామి, వెంకటేశ్వర స్వామి గుళ్ళ చైర్మన్ డైరెక్టర్లు ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ శనివారం జరిగింది. ఎమ్మెల్యే ముస్తఫా ముఖ్య అతిథిగా విచ్చేసి తొలుత స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు ఎమ్మెల్యే ముస్తఫాకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం మెడికల్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్న నినాదంతో పేదలకు సహాయం చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. బీపీ, షుగర్, డెంగ్యూ, కంటికి సంబంధించిన అనేక రకాల వ్యాధులకు పరీక్షలు చేశారన్నారు. ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కమిటీ వారు ఎమ్మెల్యే ముస్తఫాను ఘనంగా సన్మానించారు. మూడు గుళ్ళ చైర్మన్ జేపీఎన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, డైరెక్టర్లు శ్రీనివాసరెడ్డి, విశాలాక్షి, నరేష్, జ్యోతి, రామ కోటేశ్వరరావు, రత్నం, అనిత, శివ కుమారి, తులసీ హాస్పిటల్స్ డాక్టర్లు మౌనిక దేవప్రభాత్, సాయి చైతన్య, మాధవిలత, వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూకు నివాళి

విశాలాంధ్ర-తెనాలి : భారత ప్రజాస్వామ్య పితామహుడు ఆధునిక భారతదేశ నిర్మాత పండిట్ జవహర్‌లాల్‌నెహ్రూ అని వక్తలు ఆయనకు నివాళులు అర్పించారు. తెనాలి పట్టణ పరిసర ప్రాంతాల్లో నెహ్రూ వర్ధంతి సభలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి సభలో డాక్టర్ చందు సాంబశివుడు మాట్లాడుతూ చరిత్రపై చెరగని ముద్ర వేసిన సార్వకాలిక మహోన్నత రాజనీతిజ్ఞులలో ప్రముఖుడు జవహర్ లాల్ అన్నారు. వైదేశిక నీతిలో నెహ్రూ అలీన విధానం ద్విధ్రువ ప్రపంచపు అధికార రాజకీయాలల్లో చిక్కుకోకుండా దేశాన్ని కాపాడిన మహోన్నతుడు నెహ్రూ అన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్హతలతో నిమిత్తం లేకుండా 21 యేళ్లు నిండిన ప్రతి వయోజనుడికి ఓటు హక్కు కల్పించారని చెప్పారు. ప్రపంచపు అతి పెద్ద ప్రజాస్వామిక వ్యవస్థగా భారతదేశం ఆవిర్భంచి సుస్థిరంగా వర్ధిల్లుతుందంటే అందుకు నెహ్రూనే ప్రధాన కారణం అన్నారు. ఆయన మే 27వ తేదీ 1964వ సంవత్సరంలో మృతి చెందారు. గాంధీచౌక్‌లో నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సంస్థలు, ప్రముఖులు పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పెదరావూరు, కొలకలూరు, నందివెలుగు తదితర గ్రామాల్లో నెహ్రూ వర్ధంతి జరుపుకున్నారు.

ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సినీ రాజకీయ రంగాల్లో తన దైన ముద్రవేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా నిలిచిపోయిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలని అవగాహన మనమూ పాడుదాం! రండి! బృంద సభ్యులు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో ఎన్టీఆర్ శత జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గాయకులు, కళాకారులు పాల్గొని ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు. అనంతరం మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి మాట్లాడుతూ కళారంగం, రాజకీయ రంగం రెండింటిలో విశిష్ట సేవలందించి ఎంతగానో ప్రజాభిమానం చూరగొన్న ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నా యంటే మరణానంతరం కూడా ఆయనను ప్రజలు ఎంతగా ఆరాదిస్తున్నారో అందరికీ అర్థమవుతుందన్నారు. గాయకులు పి.ఘనశ్యామాచారుయయలు మాట్లాడుతూ ఎన్టీఆర్ వ్యక్తిత్వం అసాధారణమైందని, ఆకర్షణీయమైందన్నారు. పలువురు గాయనీ, గాయకులు ఎన్టీఆర్ సినిమాల్లోని పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, మల్లేశ్వరరావు, రాజ్యలక్ష్మి, మొగిలి, సీతారాం, గోవిందమ్మ తదితరులు ఉన్నారు.

పఠాన్ అర్సియాకు నగదు బహుమతి

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణానికి చెందిన పఠాన్ అర్షియా 10వ తరగతిలో 530 మార్కులు, ఇంటర్ మొదటి సంవత్సరంలో 460 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. విద్యార్థిని పఠాన్ అర్సియాను శనివారం అంజుమన్ కమిటీ కార్యాలయంలో కమిటీ సభ్యులు అభినందించి నగదు బహుమతిగా అందించారు. అంజుమాన్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మాట్లాడుతూ పేద ముస్లిం విద్యార్థులకు విద్యను అభ్యసించేందుకు కమిటీ తరపున సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ మహమ్మద్(మామ), సెక్రటరీ షేక్ మస్తాన్, ట్రెజరర్ షేక్ కరిముల్లా, అంజుమన్ కమిటీ డైరెక్టర్లు పఠాన్ గఫూర్‌ఖాన్, షేక్ సిలార్ భాష, సయ్యద్ జిలాని, పఠాన్ జమాల్ ఖాన్, మైనార్టీ నాయకులు షేక్ మొహమ్మద్ షేక్ జానీ భాష తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు, కార్యకర్తలకు సన్మానం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం దుగ్గిరాల జంపాల వారి కాంప్లెక్స్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలకు సన్మానం చేశారు. మొత్తం మండంలోని 40మందికి సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు పుష్పగుచ్ఛాలు, శాలువా, మెమొంతో ఘనంగా సన్మానించారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-తాడికొండ: గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన లాం గ్రామ సమీపంలోని కల్వర్టు వద్ద శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం లాం గ్రామ సమీపంలోని కల్వర్టు వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహం ఉందని గ్రామస్తులు సమాచారం అందించారు. మృతురాలు వయసు 45 సంవత్సరాలు ఉంటుందని, ఎర్ర నైటీ ధరించి ఉందని తెలిపారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉందని అన్నారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం జిజిహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

టిడ్కో గృహాలకు తాగునీటి సరఫరా

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి టిడ్కో గృహ సముదాయంలో నీటిని సరఫరా చేసే మోటార్లు చెడిపోయాయని సాకుతో గత రెండు రోజులుగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జలధార పేరుతో రెండు మంచినీటి ట్యాంకర్‌లను పంపించి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తాగునీటిని సరఫరా చేయిస్తున్నారు. నీటి సమస్య ఏర్పడి మూడురోజులు అవుతున్నా సరైన చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర-దుర్గి: గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత అని పంచా యతీ కార్యదర్శి హఫీజుద్దీన్ అన్నారు. మండల పరిధిలోని అడిగొప్పుల గ్రామ పంచాయతీ నందు శనివారం మేరీ లైఫ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహాలలోని పనికి రాని చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తడిచెత్త, పొడిచెత్తగా వేరుచేసి గ్రీన్ అంబాసిడర్లు రిక్షాతో మీఇంటి వద్దకు వచ్చినప్పుడు మీరు వేరుచేసిన చెత్తను రిక్షాలో ఉన్న తడి, పొడి పేర్లు వ్రాసి ఉన్న డబ్బాల్లో వేయాలని ప్రజలకు సూచించారు. ఇంటిలోని చెత్తను తడిచెత్త, పొడిచెత్తగా వేరుచేసే విధానం గురించి గృహస్తులకు అవగాహన కల్పించారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-నరసరావుపేట: విద్యార్థుల్లో పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు నరసరావుపేట శాఖ గ్రంథాల యంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నామని గ్రంథాలయ అధికారి ఎడ్లపాటి రాధా అన్నారు. విద్యార్థు లకు పుస్తక పఠనం, జనరల్ అవేర్నెస్, జనరల్ నాలెడ్జ్, గణితం, బేసిక్ గణితం, మోటివేషన్, దేశభక్తి గేయాలు నేర్పిస్తున్నామని, శనివారం తాళ్లూరి మల్లికార్జునరావు, బిహెచ్‌వి రాఘవరావు మాస్టర్‌లు విద్యార్థులకు మోటివేషన్, జనరల్ సైన్స్ క్లాసులను నిర్వహించారని రాధా తెలిపారు. విద్యార్థులు పాల్గొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

ఉపాధి కూలీలకు వేసవి జాగ్రత్తలపై అవగాహన

విశాలాంధ్ర-నూజెండ్ల: మండ లంలోని పువ్వాడ పంచాయతీ పరిధిలోగల పువ్వాడ ఎస్సీ కాల నీలో శనివారం ఆయుష్ వైద్యాధి కారి ఆర్ శ్రీనివాస్ ఉపాధి పనులు చేసే మహిళలకు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటిపై అవగాహన కల్పించారు. ఉదయం 7 గంటల నుండి 10 గంటల లోపు ఉపాధి పనులు ముగించుకోవాలని, పనులకు వెళ్లేటప్పుడు తల ఎండ తగలకుండా తలపాగాను కానీ టోపీ కానీ పెట్టుకోవాలని సూచించారు. పని ప్రదేశాలలో తప్పనిసరిగా మంచినీళ్ల ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుష్ మందులను పంపిణీ చేశారు. ఆయుష్ సిబ్బంది రాజశేఖర్ పాల్గొన్నారు.

శరణార్థుల ఆకలి తీరుస్తున్న బైక్ మెకానిక్‌లు

విశాలాంధ్ర-వినుకొండ: ఈశ్వర్ అల్లా టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతి శుక్రవారం 200 మందికి అన్నదానం చేస్తోంది. పేదలకు బాసట వినుకొండ పట్టణానికి చెందిన మెకానికులు సమాజంలో పేదల కోసం తమ వంతు చేయూత అందిస్తున్నారు. కొంత నగదును అందరి వద్ద నుండి నగదు పోగు చేసి ప్రతి శుక్రవారం ఆకలితో అలమటిస్తున్న పేదలకు అన్నదానం చేయాలని సంకల్పించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ప్రతి శుక్రవారం రాత్రి పూట అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సమీప ప్రాంతంలోని అనాథలు నిరుపేదలు ఆకలి తీర్చుకుంటున్నారు. తమ ఆకలి తీరుస్తున్న మెకానిక్ యువకులకు వారు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

అంజిరెడ్డి హాస్పిటల్‌లో వైద్య చికిత్సలు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా కేంద్రమైన నరస రావుపేట పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం క్రింద పీడియాట్రిక్ కార్డియాలజీ వైద్య చికిత్సలు ప్రారంభించామని, ఉమ్మడి గుంటూరు జిల్లాలో మరి ఎక్కడ ఈ వైద్య సేవలు అందుబాటులో లేవని జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ఆరు నెలల వ్యవధిలో అంజిరెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో 100 ఎంజాయో గ్రామ్, ఎంజాయ్ ప్లాస్టిస్ ఆపరేషన్లు విజయవంతంగా చేసిన సందర్భంగా శనివారం డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద ఇంటర్నేషనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శబరి గిరీష్ ఆధ్వర్యంలో గత ఆరు నెలల్లో 100 ఎంజాయ్ ప్లాస్టిస్ ఆపరేషన్లు నిర్వహించామన్నారు. హైదరాబాద్ స్టార్ హాస్పటల్ చెందిన డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో పీడియాట్రిక్ కార్డియాలజీ వైద్య చికిత్సలు తమ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయన్నారు. చిన్నపిల్లల్లో గుండెకు సంబంధించిన ఎలాంటి ఇబ్బందులు వున్నా తమ ఆసుపత్రిలో సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ శబరి గిరీష్, డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

గంధం సేవలను కొనియాడిన చాగంటి

విశాలాంధ్ర-వినుకొండ: దీర్ఘకాలిక వేదగ్రస్తులకు పౌష్టికాహార వస్తువులు అంద జేయడం అభినందనీయమని వినుకొండ నియోజకవర్గ బార్ అససియేషన్ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి అన్నారు. పట్టణంలోని న్యాయవాదుల సంఘం భవనము నందు శనివారం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందించే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ న్యాయవాది పిజె లూకా, చాగంటి వీరాంజనేయ చౌదరి ముఖ్యఅతిథిలుగా పాల్గొని ప్రసంగించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని గంధం వెంకటేశ్వర్లు మొదటి నుండి సేవా కార్యక్రమాల్లో ముందుండేవారని, ఆయన మా బార్ అసోసియేషన్ సభ్యుడు కావడం ఆనందదాయకమని అన్నారు. గంధం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నానని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన ఆయన, తనతోపాటు బియ్యం పంపిణీ చేసిన కేవీ సుబ్బారావును అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎలీషా బాబు, అశోక్ కుమార్, విజయ్ కుమార్, రమణారెడ్డి, వైయస్సార్ జీకే వినీల అనురాధ సురేష్ పలుగు న్యాయవాదులు ఆరోగ్య సిబ్బంది బాధితులు పాల్గొన్నారు.

స్వపక్షమే విపక్షంగా ప్రశ్నల దాడి

- మున్సిపల్ సమావేశానికి టీడీపీ కౌన్సిలర్లు డుమ్మా...
- కోరం లేక ఆలస్యంగా ప్రారంభం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపల్ సమావేశంలో నూతన దృశ్యం ఆవిష్కృత మైంది. విపక్ష టీడీపీ సభ్యులు మహానాడుకు తరలివెళ్లడంతో స్వపక్షమే విక్షంగా మారింది. సమస్యలపై అధికార పార్టీ కౌన్సిలర్లు గళమెత్తారు. ఊహించని విధంగా కౌన్సిలర్లు ప్రశ్నల వర్షం కురిపించ టంతో చైర్మన్ రఫాని, అధికారులు ఖంగుతిన్నారు. రెండేళ్లు కావస్తున్నా ఏపనులు చేయించలేకపోతున్నామని వాపోయారు.

శనివారం ఉదయం 11గంటలరకు మున్సిపల్ అత్యవసర సమావేశం జరుగుతుందని కౌన్సిల్ సభ్యులకు సమాచారం పంపారు. అయితే 11.30 వరకు చైర్మన్ షేక్ రఫాని సమావేశానికి రాలేదు. అనంతరం సమావేశానికి అధ్యక్షత వహించిన చైర్మన్, కమిషనర్ సీహెచ్ గోవిందరావు టీడీపీ సభ్యులతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు సైతం హాజరుకాలేదన్న విష యాన్ని గుర్తించారు. అజెండలోని అంశాలు ఆమోదం పొందాలంటే కోరం అవసరం. కొంతమంది కౌన్సిలర్లుకు ఫోన్లు చేశారు. ఈ క్రమంలో స్వచ్ఛసర్వేచ్ఛన్ ఆవార్డులు పేరుతో కొంతమంది ప్రముఖులను సత్కరించారు. అనంతరం 12గంటలకు సమావేశం ప్రారంభమైంది.

ఎన్నో సమావేశాల్లో తాము కుక్కల సమస్యపై ప్రస్తావిస్తున్నా అధికారులు పట్టించుకోవటం లేదని, కనీసం సమస్య ఎలా పరిష్కరించాలన్న అంశంపై కూడా అలోచించటం లేదని కౌన్సిలర్లు బేరింగ్ మౌలాలి, కరిముల్లా తదితరులు ప్రశ్నించారు. కోతుల సమస్య తీవ్రంగా ఉందని మానుకొండవారిపాలెం గ్రామానికి చెందిన కౌన్సిలర్ మాధవిరెడ్డి ఫిర్యాదు చేశారు. కొన్ని మున్సిపాలిటీలలో కుక్కలను పట్టి, అడవుల్లో వదిలివేస్తున్నారని ఆ దిశగా ఎందుకు ఆలోచించటం లేదంటూ ధ్వజమెత్తారు. ఇందుకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ సీహెచ్ గోవిందరావు సమాధానం ఇస్తూ ఆయా మున్సిపాలిటీలలో అమలు చేస్తున్న విధానాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వీలిన గ్రామాల సమస్యలు పట్టవా...?

తాము గెలిచి రెండేళ్లు కావస్తున్నా ఒక్క పనిచేయించకోలేకపోయామని గణపవరంకు చెందిన కౌన్సిలర్ సాగర్ ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామం మున్సిపాలిటీలో విలీనమై తాము కౌన్సిలర్లుగా గెలిస్తే సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆశించామని, కాని ఇందుకు భిన్నంగా గణపవరం నుంచి 5 మంది కౌన్సిలర్లు గెలిచినా అభివృద్ధి శూన్యమన్నారు. గ్రామంలో శ్మాశన వాటికను ఏర్పాటు చేయాలని కోరారు. పసుమర్రుకు చెందిన జాలాది సుబ్బారావు మాట్లాడుతూ వీలిన గ్రామాల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇందుకు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ అన్ని వార్డుల సమగ్రాభివృద్ధి తమ లక్ష్యమని తెలిపారు. విలీన గ్రామాల్లో సమస్యలు పరిష్కరించటానికి కోర్టు కేసులు అడ్డంకిగా మారాయని వివరించారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్ గోవిందరావు మాట్లాడుతూ విలీన గ్రామ సమస్యలపై ఈ నెల 30న ఉన్నతాధికారులతో సమావేశం ఉందని, ఆ సమావేశంలో నిర్ణయిం తీసుకొనే అవకాశం ఉందని వెల్లడించారు. డీఈఈ తోట వెంకట రమణ మాట్లాడుతూ విలీన గ్రామాలైన గణపవరం, పసుమర్రులో సమగ్ర మంచినీటి సమస్య పరిష్కారానికి రూ.37 కోట్లతో అంచానాలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. తాగునీటి సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం మిస్తూ డీఈఈ రంగుమారిన నీరు ఇక రాదని, వాటిని అరికడుతున్నట్లు తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ పురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపాలిటీలో పరిధిలో సేవా రంగంలోనూ, ఇతర రంగాలలోనూ ప్రతిభ కనపరిచిన వారిని సన్మానించి, వారిని అబినందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాల్లో వారికి సత్కరించారు. స్వచ్ఛసర్వేక్షన్ ఆసుపత్రిగా ప్రగతి నర్సింగ్ అధినేత డాక్టర్ కొల్లా అమర్, హోటల్‌గా పద్మనాభ హెూటల్, పాఠశాల ఏఎంజీతో పాటు సేవారంగంలో దత్త సాయి పీఠం పూసపాటి బాలాజీ, విన్సెంట్‌పాల్, తన్నీరు శ్రీనివాసరావులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చిలకలూరిపేట పురపాలక సంఘానికి చెందిన పలువురు వివిధ రంగాల్లో అగ్రగామిగా నిలిచి, స్ఫూర్తిగా నిలుస్తున్నారని వెల్లడించారు. కోవిడ్ సమయంలో మానవీయమైన సేవలు అందించినందుకు డాక్టర్ కొల్లా అమర్ పురపాలక సంఘం తరుపున మరో పురస్కారం అందుకున్నారు.

సౌకర్యాల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా మున్సిపాలిటీ అన్ని చర్యలు తీసుకుంటున్నదని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అన్నారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చెత్త తరలించే కొత్త ట్రాక్టర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. టిడిపి హయాంలో ప్రజలు పలు ఇబ్బందులకు గురయ్యారని. ట్యాంకర్ల తో ప్రతి ఏటా త్రాగునీరు సరఫరా చేసి ఏడాదికి నాలుగు కోట్లు స్వాహా చేశారని. నేడు ఆ పరిస్థితి లేదని 60 లక్షలతో చెరువు మరమ్మతులు చేపట్టి ప్రతిరోజు కుళాయిలు ద్వారా తాగునీరు సరఫరా చేసి ట్రాక్టర్ల సంస్కృతికి అడ్డుకట్ట వేశామని. అన్నారు. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా మాట్లాడుతూ. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వచ్చిన నాటి నుండి పట్టణం అభివృద్ధితోపాటు తాగునీటి సమస్య పూర్తిగా తీరిపోయిందని డ్రైనేజీ వ్యవస్థ ఎంతో మెరుగుపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ బత్తుల పద్మావతి, యార్డు చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి, ఎంపీపీ పగడాల వెంకటరామిరెడ్డి, తహ:ఆల్దార్ కిరణ్ కుమార్. కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను గ్రామీణ పేదలు సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని విజయవంతం చేయ వచ్చని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ కోరారు. జిల్లా వినుకొండ మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో శుక్రవారం ఉదయం గ్రామోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ తొలిత వినుకొండ తహసిల్దార్ కిరణ్ కుమార్‌తో కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రజలతో చర్చలు నిర్వహించారు. గ్రామాన్ని పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని, వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పరిసరాలు పరిశుభ్రత పనులపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పనితీరు పట్ల సూచనలు చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను వారికి అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక అధికారుల పట్ల ప్రజలు స్నేహపూర్వకంగా ఉంటూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జనసేనలో చేరిన తండావాసులు

విశాలాంధ్ర-బొల్లాపల్లి : పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండల పరిధిలోని పలుకూరు తండాకు చెందిన 15 కుటుంబాల వారు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం ఆ పార్టీ ప్రోగ్రాం కమిటీ సభ్యులు యాదాల వెంకటేష్ సమక్షంలో తండాకు చెందిన హనుమాన్ నాయక్, చంద్ర నాయక్, రాము నాయక్, మహేష్ నాయక్, బాబు నాయక్, రమేష్ నాయక్ జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కె.నాగ శ్రీను, అడపాల అనిల్, ఎస్.సాల్మన్ రాజు, జి.మణికంఠ, టి.రమేష్ యాదవ్, టి.అనిల్, పి.అభిమాన్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌పీవీఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విజయలక్ష్మి

విశాలాంధ్ర-మాచర్ల: హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్, వెల్ఫేర్ అవేర్నెస్ ఎపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన చెన్నుపాటి విజయలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రాజ్యాంగం ప్రకారం తమ హక్కులను సాధిం చుకునేందుకు కృషి చేయాలన్నారు. చట్టం, న్యాయవ్యవస్థల పట్ల అవగాహన కలిగి ఉండి, సమాజంలో ఎవరైనా వ్యక్తుల హక్కులను కాలరాసేలా ఉంటే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. హక్కుల విషయంలో ఎవరికైనా అన్యాయం జరిగితే తమను సంప్రదించాలని ఆమె కోరారు. మహిళలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ప్రభుత్వం కల్పించిన ప్రత్యేక చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇప్పటినుండి మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందేందుకు హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఎస్సైగా వెంకట్రావు బాధ్యతలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు నూతన ఎస్సైగా వెంకట్రావు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈపూరు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వర్తించి బదిలీపై పెదకూరపాడు ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, శాంతిభద్రతల విషయంలో నియమ నిబంధనలతో పనిచేస్తానని అన్నారు. మండలంలో ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా ప్రజలు శాంతియుతంగా ఉండాలని కోరారు.

గ్రామ సభలో పాల్గొన్న తహశీల్దార్

విశాలాంధ్ర-గురజాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు-భూ రక్షా కార్యక్రమము పురస్కరించుకుని గురజాల మండల పరిధిలో గల గొట్టిముక్కల, గంగవరం గ్రామాల్లో తహశీల్దార్ అధ్యక్షతన గ్రామసభలను నిర్వహించారు. తహశీల్దారు దానియేలు మాట్లాడుతూ రైతులకు రి-సర్వే గురించి వివరించి అవగాహన కల్పించి సర్వే నిర్వహించు సమయంలో రైతులు ఏ ఏ డాకుమెంట్స్ తో ఫీల్డ్ నందు హాజరు కావాలో తదితర అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబందిత సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, రైతులు, వాలంటీర్లు, సచివాలయుల సిబ్బంది పాల్గొన్నారు.

స్వామి వార్లను దర్శించుకున్న హైకోర్టు జడ్జి

విశాలాంధ్ర-అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అమరావతిలో కొలువుతీరి ఉన్న శ్రీ బాల చాముండిక సమేత అమరేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శనివారం హైకోర్టు జడ్జి జి.రామకృష్ణ ప్రసాద్, ఉన్నతాధికారులు బాల చాముండేకా సమేత అమరేశ్వర స్వామివార్లను దర్శించి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోనే ప్రధాన అర్చకులు మంత్రోచ్ఛరణతో స్వామి వారిని అభిషేకించి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు. కార్యక్రమంలో అమరావతి పోలీసు అధికారులు, దేవాదాయ ధర్మాదాయ అధికారులతో పాటు ఆలయ అధికారులు ఉన్నారు.

పెరిగిన విద్యుత్ చార్జీలపై నిరసన

విశాలాంధ్ర-బొల్లాపల్లి : రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిన విద్యుత్తు చార్జీలు, విద్యుత్ కోతలకు నిరసనగా టీడీపీ పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలంలోని మూగచింతలపాలెం గ్రామం సబ్ స్టేషన్ వద్ద మంగళవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బొల్లాపల్లి మండల టీడీపీ కన్వీనర్ జరపల గోవింద నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ధరలను అంతు పంతులు లేకుండా పెంచుతూ పేద ప్రజల నెత్తిన భారాల మోపుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజల కష్టాలను గుర్తించి విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి పి. నాగేశ్వరరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు, టి. వెంకటేశ్వర్లు, రంగయ్య, శ్రీనివాసరావు, నారాయణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హనుమంతరావు మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని బలుసుపాడు గ్రామానికి చెందిన చిన్నం హనుమంతరావు నియోజకవర్గ పరిధి లోని సత్తమ తల్లి దేవత మొక్కుబడి చెల్లించేందుకు వెళ్లి వస్తుండగా శుక్రవారం టాటా మ్యాజిక్ బోల్తా పడి గాయాల య్యాయి. సత్తెనపల్లి ప్రభుత్వం ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. హనుమంతరావు మృతితో బలుసుపాడు గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

మహానాడుకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-పెదకూరపాడు : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పండుగ అయినా మహానాడు కార్యక్రమానికి పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ నాయకత్వంలో నియోజ వర్గ నాయకులు రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నట్లు జిల్లా టిడిపి నేత అత్తిమల రమేష్ అన్నారు. మహానాడుకి అనుకున్న దానికన్నా 27వ తారీకు మొదటిరోజు ప్రతినిధుల సమావేశానికి 15వేలు మంది వస్తారని అంచనా వేస్తే సుమారు 25వేల మంది వచ్చారన్నారు. మహానాడు పండగ వాతావరణం చూస్తుంటే రాష్ట్రంలోనే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రమేష్ అన్నారు. రాష్ట్రంలోనే వివిధ సామాజిక వర్గాలందరు కూడా వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకతను ఎల్లపుచ్చుతున్నారని, వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకి అనుగుణంగా పరిపాలన చేస్తుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, పెదకూరపాడు క్లస్టర్ ఇంచార్జ్ వడ్లమూడి అప్పారావు, మండల టీడీపీ నాయకులు వడ్లమూడి కిషోర్, గుడిపూడి రాజు, ముస్లిం, మైనార్టీ సెల్ నాయకులు షేక్ మన్సూర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలును తనిఖీ చేసిన న్యాయమూర్తులు

విశాలాంధ్ర-గురజాల: పట్టణంలోని సబ్ జైల్‌ను స్థానిక సివిల్ జడ్జి బి ఎల్ వెంకట శేషాద్రి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి షర్మిల శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ జైల్లోని ఖైదీలతో న్యాయమూర్తి శేషాద్రి మాట్లాడుతూ సబ్ జైల్ నందు మీకు సకాలంలో భోజనం, వైద్య సదుపాయాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తి షర్మిల మాట్లాడుతూ మీలో ఎవరికైనా న్యాయవాది లేకుంటే న్యాయమూర్తికి అర్జీ పెట్టుకుంటే వారికి ఉచిత న్యాయ సహాయాన్ని కోర్టు వారు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం న్యాయమూర్తులు ఖైదీల వంటగదిని, వారి ఆహారాన్ని పరిశీలించారు. అలాగే స్టోర్ రూమ్‌ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తుల వెంట సబ్ జైల్ విసిటింగ్ న్యాయవాది కలివెల ప్రభుదాసు, బార్ అధ్యక్షులు ఎస్కే జానీ భాష, సబ్ జైల్ సూపరెంటెండ్ సిహెచ్ సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నివారించాలి

విశాలాంధ్ర-వినుకొండ: ఆర్టీసీ సెంటర్లో ట్రాఫిక్ పెరిగిపోయి వచ్చి పోయే బస్సులకు ఇబ్బంది కలుగుతుందంటూ ఆర్టీసీ డిఎం కోట నాయక్. ఏడిసి కృష్ణ శనివారం పట్టణ సీఐ సాంబశివరావుకు వివరించారు. ఆర్టీసీ డిపో ఎదురు సిఐ సాంబశివరావు తమ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సమయంలో కలిసి పరిస్థితి వివరించారు. రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు బస్సులు డిపోలోకి వచ్చి పోయే క్రమంలో రోడ్డుపై పలు వాహనాలు నిలపడంతో బస్సులకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. సీఐ సాంబశివరావు మాట్లాడుతూ ఆర్టీసీ ఆటో యూనియన్లతో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామని డిఎంకు తెలిపారు.

పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు

విశాలాంధ్ర-వినుకొండ: పిల్లలు మోటార్ సైకిల్ నడపటం త్రిబుల్ రైడింగ్ చేయటం వంటి వాటిపై శనివారం కూడా పట్టణ సీఐ ఎస్ సాంబశివరావు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని కఠినంగా నిర్వహించారు. శివయ్య స్థూపం సెంటర్, ఆర్టిసి సెంటర్ పలు సెంటర్లో ఈ కార్యక్రమాలు చేపట్టి ద్విచక్ర వాహనాలు నడుపుతున్న బాలలను ఆపి వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే సంబంధిత కుటుంబ సభ్యులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. చిన్నపిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా కేసులు పెడతామని సాంబశివరావు వారిని హెచ్చరించారు.

రహదారి నిర్మాణం కోసం జాయింట్ ఇన్‌స్పెక్షన్

విశాలాంధ్ర - నకరికల్లు : మండల కేంద్రమైన నకరికల్లు నుండి శివాపురం గ్రామం వెళ్ళు రహదారి నిర్మాణ విషయమై శనివారం రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయితీరాజ్‌శాఖ అధికారుల సమక్షంలో జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నకరికల్లు గ్రామం నుండి శివాపురం తండా రహదారి నిర్మాణంలో భాగంగా 560 మీటర్లు నిడివి గల రహదారి ఫారెస్ట్ వారికి చెందినదా కాదా అనేది నిర్ధారించుటకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించినట్లు తెలిపారు.

సినీ పక్కీలో కారు చోరీ

చాకచక్యంగా దొంగను పట్టుకున్న పోలీసులు

విశాలాంధ్ర-నరసరావుపేట: ట్రావెల్స్ కారును అద్దెకు తీసు కొని సినిమా పక్కీలో కారు డ్రైవర్ను మాయ చేసి కారుతో ఉడాయిం చిన కారు దొంగను నరసరావుపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి శనివారం తమ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో కారు దొంగ వివరాలను తెలియజేశారు. హైదరాబాదు లోని ఐడి బొల్లారం ప్రాంతానికి చెందిన షేక్ మస్తాన్ వలి విజయవాడలోని శైలజ కార్ ట్రావె ల్స్ నుండి టయోటా ఇన్నోవా కార్‌ను అద్దెకు తీసుకొని నరసరావుపేటకు వచ్చారు. పట్టణం లోని గాంధీ పార్క్ వద్ద కారు నిలిపి డ్రైవర్ అజిత్‌కు డబ్బులు ఇచ్చి బిర్యాని తీసుకు రమ్మని పంపించాడు. అజిత్ హెూటల్‌కు వెళ్లి బిర్యానీ తీసుకొని వచ్చేలోపు మస్తాన్ వలి ఇన్నోవా కార్‌తో పరారయ్యాడు. డ్రైవర్ అజిత్ ఫిర్యాదు మేరకు నరసరావుపేట వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మస్తాన్ వలి హైదరాబాదులో కార్ ట్రావెల్స్‌లో డ్రైవర్‌గా పనిచేస్తూ తాను కూడా కార్ ట్రావెల్స్ ఏర్పాటు చేయాలని తలంపుతో విజయవాడకు వచ్చి శైలజ ట్రావెల్స్ వద్ద ఇన్నోవా కార్ ఏపీ 16 టివి 0001ను రోజు 7,500 రూపాయలకు అద్దెకు తీసుకున్నాడు. ట్రావెల్స్ డ్రైవర్ అజిత్‌తో కలిసి నరసరావుపేటకు వచ్చారు. గాంధీ పార్క్ వద్ద కార్ నిలిపి డ్రైవర్ను బిర్యానీ ప్యాకెట్ కోసం పంపించాడు. వెంటనే కారును తీసుకొని హైదరా బాద్‌కు వెళ్లాడు. అక్కడ కారు నంబర్ ప్లేట్ మార్చి ఏపీ 35 ఏఎఫ్ 4465 నంబర్ బిగిం చాడు. నరసరావుపేట పోలీసులు తెలంగాణ పోలీసులతో కలసి సైంటిఫిక్ ఎవిడెన్స్ సేకరించి మస్తాన్‌వలిని అదుపులోకి తీసుకున్నారు. ట్రావెల్స్ యజమానులు తమ కార్లను అద్దెకిచ్చేటప్పుడు సరైన సమాచారం తెలుసుకోకుండా ఇవ్వవద్దని, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు గుర్తు తెలియని వాహనాల్లో ప్రయాణించి మోసపోవద్దని జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి అన్నారు. కార్ డ్రైవర్‌ను చాకచక్యగా అరెస్ట్ చేసిన వన్ టౌన్ సీఐ ఏ అశోక్ కుమార్, టూ టౌన్ సీఐ పి.వీరేంద్ర బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు, సిబ్బందినీ ఎస్పీ అభినందించి రివార్డ్ అందజేశారు.

మహారాజశ్రీ గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S.No. 6/2021

బిట్వీన్ :
నేలపల్లి అదెయ్య - వాది
వర్సస్
పోటు శ్రీనివాసరావు, తండ్రి లేటు వెంకటక్రిష్ణయ్య
శ్రీనగర్ గ్రామము, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా
- 4వ ప్రతివాది

పై నంబరు దావాను వాది మీపై డిక్లరేషన్ పొందు నిమిత్తము దావా దాఖలు చేయగా మీరు గ్రామములోనే యుండి దావా సమన్లులను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ దిగువ పత్రికా ప్రకటన ద్వారా మీకు దావా సమన్లులను అందజేయుటకు **ది.14-06-2023వ** తేదిన వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా కాని వచ్చి శ్రీ గురజాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టువారి యెదుట హాజరు కాగలరు. లేనిచో దావాయందు మీ పై పరోక్షముగా తీర్మానించెదరు.
వాయిదా తేది : 14-06-2023

దార్ల కిరణ్ దాస్,
వారి తరపు న్యాయవాది, గురజాల

మహారాజశ్రీ మాచర్ల ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
E.P : 8/2021, O.S 172/2018

బిట్వీన్ :
పులుసు రామచంద్రారెడ్డి - D.H.R
వర్సెస్
బద్దెల పుల్లయ్య - J.D.R

ఈ దిగువ షెడ్యూలు ఆస్తి **ది. 14-6-2023 న ఉదయం 10:30 గంటలకు,** శ్రీ కోర్టు వారు వారి ఆవరణలో బహిరంగ వేలం వేయుదురు. ఆసక్తి కలిగిన పాటదారులు శ్రీ కోర్టు వారి షరతులకు లోబడి వేలంలో పాల్గొనవలెయును.
షెడ్యూలు : గుంటూరు డిస్ట్రిక్ట్ నరసరావుపేట జిల్లా రిజిస్టార్, మాచర్ల సబ్ రిజిస్టర్ ఆఫీస్, మాచర్ల మండలం నాగులవరం గ్రామ పరిధిలోని సర్వే నెం. 110 లో గల ఎ.0.15 సెంట్లు, సర్వే నెం.59-A లో గల ఎ.1-00 సెంట్లు, సర్వే నెం. 71 లో గల ఎ.1-02 సెంట్లు, సర్వే నెం. 81-A లో గల ఎ.0-39 సెంట్లు, సర్వే నెం. 90-A లోగల ఎ.0-20 సెంట్లు మరియు సర్వే నెం. 90-B లో గల ఎ.0-20 సెంట్ల తో సహా మొత్తం ఎ.2.96 సెంట్ల మెట్ట భూమికి హద్దులు :
తూర్పు : పెరుమాళ్ళ ఉసయ్య
దక్షిణం : వస్త్రాపూరి గంగిరాజు
పడమర : అల్లు విజయభాస్కర రెడ్డి
ఉత్తరం : గోగిరెడ్డి చిన్న వెంకటరెడ్డి
D.H.R విలువ .... రు. 1,00,000/-
వేలం తేది. 14-6-2023.
పరదర్ హియరింగ్ : 21-6-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గట్ల సత్యనారాయణరెడ్డి
D.H.R తరపున న్యాయవాది
మాచర్ల - 522426.

పోటీ పరీక్షల్లో నారాయణ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - చీరాల : తమ విద్యార్థులు పోటీ పరీక్షలలో సత్తా చాటుతూనే ఉంటారని నారాయణ కళాశాల ఏఓ చిట్టిబాబు అన్నారు. శనివారం చీరాల నారాయణ కళా శాలలో తెలంగాణ ఎంసెట్ పరీక్షల లో సత్తా చాటిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సోమిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఎంసెట్‌లో ఎంపీసీ ఇంజినీరింగ్ విభాగంలో చేతన్ 2685 ర్యాంక్, వినయ్ సాయి కళ్యాణ్ 8584 ర్యాంక్ పొందారని అన్నారు. బైపీసీ విభాగంలో రేష్మ చంద్రిక 9529ర్యాంక్, నిస్సి నిహారిక 10537 ర్యాంక్ సాదించారని అన్నారు. 10 వేల లోపు నలుగురు విద్యార్థులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం బాలక్రిష్ణ రెడ్డి,డీన్ పిచ్చి రెడ్డి పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున రూరల్ ప్రాంతాల నుంచి పట్టణానికి విచ్చేసే పాదచారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నామని సమాజ్వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ బాబు అన్నారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాదీ పార్టీ నాయకులు సత్యం, నీలవేని తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు శిక్షణ శిబిరాలు దోహదం

విశాలాంధ్ర - నిజాంపట్నం : విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించుకునేందుకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని నిజాంపట్నం శాఖ గ్రంథాలయ అధికారిణి ఎస్.విజయలక్ష్మి తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు చేస్, కోకో ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదపడతాయని చెప్పారు. విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకుని మరింత పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. చదువుతోపాటు విజ్ఞాన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. పాఠశాలకు వేసవి సెలవులు రావడంతో విద్యార్థులు ఇంట్లో ఖాళీగా ఉండకుండా వారిని తల్లిదండ్రులు గ్రంథాలయాలకు తప్పక పంపించాలని ఆమె కోరారు. రీసోర్స్ పర్సన్ కొల్లిపర నరసింహారావు (బాబ్జీ) తదితరులు పాల్గొన్నారు.

ఆధునీకరించిన కార్యాలయాలు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరం, డిప్యూటీ తహసిల్దార్ కార్యాలయాలను సకల వసతులతో ఆధునీకరించారు. వాటిని చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునికత సంతరించుకున్న కార్యాలయాలు అందుబాటులోకి రావడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల వైసీపీ ఇంఛార్జి కరణం వెంకటేష్, ఆర్‌డీఓ సరోజినీ, ఎంపీడీఓ నేతాజీ, ఎంఆర్ఓ ప్రభాకర రావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, పులి వెంకటేశ్వర్లు, బుర్ల సాంబశివరావు, బోయిన కేశవులు, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల మురళి, గుంటూరు వెంకట సుబ్బారావు, షేక్ మస్తాన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సంధానకర్తలుగా వాలంటీర్లు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వైకాపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు వాలంటీర్లు సంధానకర్తలు అని స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ,వార్డు వాలంటీర్లు అందిస్తున్న సేవలకు సేవ మిత్ర, సేవ రత్న, సేవ వజ్ర పురస్కారాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజక వర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్, ఆర్డీఓ సరోజిని, ఎంపీడీఓ నేతాజీ, తహశీల్దార్ ప్రభాకర రావు, ఈఓపీఆర్ఆర్‌డి మురళీ బాపూజీ, పంచాయతీ సెక్రెటరీలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కళాపరిషత్ నాటిక పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-పర్చూరు: ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని మండలంలోని వీరన్నపాలెంలో కళానికేతన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో 7వ జాతీయ నాటిక పోటీలు శుక్రవారం రాత్రి ప్రారంభమైనాయి. ముత్తవరపు సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో కొల్లా రాజమోహనరావు, కొల్లా సుభాష్, పాటిబండ్ల ఆనందరావు, కేఎస్టీ సాయి, జెట్టి హరిబాబు, కోటిశివ పాల్గొని నాటికల ద్వారా సమాజంలో జరిగే సంఘటనలను దృశ్యరూపంలో ప్రదర్శించటం ద్వారా మనుషులలో ఆలోచన కలుగుతుందని వారు తెలిపారు. ప్రదర్శనలో ఉన్న మృత్యుపత్రం, పక్కంటి మొగుడు నాటికలు సమాజ రుగ్మతలను ప్రదర్శించారు. నాటికలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈనెల 29 వరకు నాటిక పోటీలు జరుగుతాయని ప్రతినిధులు తెలిపారు.

మజ్జిగ పంపిణీ అభినందనీయం

విశాలాంధ్ర-పర్చూరు: ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయటం అభినందనీయమని ఎంపిడిఓ లక్ష్మీదేవి తెలిపారు. బొమ్మల సెంటర్‌లో రోటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో ఉచిత మజ్జిగ పంపిణీని పరిశీలించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రయాణికులకు, గ్రామస్తులకు దాహార్తిని తీర్చటానికి రోటరీ సేవలు అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ప్రొగ్రాం కోఆర్డినేటర్ గడ్డిపాటి శ్రీనివాసరావు, రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు నాగభైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, ఎంపీటీసీ కిషోర్‌రెడ్డి ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పర్చూరు: హిందీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని హిందీ టీచర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు కోరారు. స్థానిక కార్యా లయంలో శనివారం డీవైఈఓ శ్రీనివాసులును దుశ్శాలువాతో సత్కరించారు. హిందీ, తెలుగు టీచర్స్ పదోన్నతులు నిర్వహించటానికి సహకరించాలని కోరారు. టీచర్స్ సమస్యలు పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని కోరారు. డీవైఈఓ శ్రీనివాసులును కలిసిన వారిలో సిహెచ్ హనుమంతరావు, ఎల్ శ్రీనివాసరావు, గంటా శివయ్య, డి.వెంకటస్వామి ఉన్నారు.

పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులను ప్రోత్సహించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జిల్లాస్థాయి పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం శనివారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టరు అధ్యక్షతన జరిగింది. వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం కింద జిల్లాలో స్థాపించిన పరిశ్రమలకు రూ.13.62 కోట్ల రాయితీ మంజూరుకు జిల్లా కలెక్టరు పి.రంజితా బాషా ఆమోదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటయ్యేలా ఏ.పి.ఐ.ఐ.సికి జిల్లాలో స్థలాలను గుర్తించాలని తెలిపారు. అద్దంకి, వేమూరు, బాపట్ల, చీరాల, పర్చూరు, రేపల్లె నియోజకవర్గాలలోని 8 ప్రాంతాలు పరిశ్రమలకు అనువైనవిగా ఉన్నాయన్నారు. ఒక్కొక్క ప్రాంతంలో కనీసం 25 ఎకరాల చొప్పున భూమిని గుర్తించే బాధ్యత ఆర్.డి.ఓలకు కేటాయిస్తూ కలెక్టరు నిర్ణయం తీసుకున్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల కార్పొరేషన్, కేంద్రం నిధులతో ఆ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణ ప్రాంతాలలో 3 ఎకరాల స్థలాన్ని ఎంపిక చేయాలని కలెక్టరు ఆదేశించారు. ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఇటీవల వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం కింద జిల్లాలో 197 మంది లబ్ధిదారులకు రూ.13.62 కోట్లు మంజూరుకు ఆమోదిం చామన్నారు. ఇందులో 54 మంది ఎస్సీలు, ఆరుగురు ఎస్టీ లబ్ధిదారులు ఉన్నారని, మిగిలినవి బి.సిలకు మంజూరు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఏర్పాటైన శుద్ధజల కేంద్రాలన్నింటిని ఆర్.డి.ఓలు తనిఖీలు చేసి ప్రభుత్వ అనుమతులను పునఃపరిశీలించాలని ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల న్నారు. వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం కింద 21 మండలాలో 67 యూనిట్లు మంజూరు చేశామన్నారు. గ్రామీణ ఖాదీ బోర్డు కింద రేపల్లెలో రూ.2 కోట్లతో చేనేత క్లస్టర్ నిర్మాణం జరుగుతుందన్నారు. అలాగే చీరాల, చెరుకుపల్లి మండలాలలో ఎస్.హెచ్.డి.పి.క్లస్టర్ అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. ఔత్సాహికులు దరఖాస్తు చేసుకున్న వెంటనే పర్యావరణ అనుమతులు, లైసెన్స్, నిబంధనలన్ని పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సింగిల్ డెస్క్ పోర్టల్లో పరిశ్రమల స్థాపన కొరకు గడిచిన 56 రోజుల్లోనే 119 దరఖాస్తులు రాగా 110 దరఖాస్తులను ఆమోదించినట్లు వివరించారు. చీరాల, అద్దంకి, వేమూరు, బాపట్ల మండలాలలో నూతనంగా స్థాపిస్తున్న పరిశ్రమలకు అధికారులు సహకరించాలన్నారు. నూతనంగా దరఖాస్తులు చేసుకునే ఔత్సాహికులకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మదన్మోహన్, ఏ.డి సూరిబాబు, కమిటీలోని అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో భారీగా అవకతవకలు

- పనులు పైన పటారం లోన లొటారం
- నాణ్యత లేకుండా పార్కింగ్ టైల్స్ నిర్మాణం
- అధ్వానంగా డ్రైనేజీ కాలువల నిర్మాణం
- సీపీఐ జిల్లా నాయకులు జేబీ శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల : అభివృద్ధి పేరుతో బాపట్ల మున్సిపాలిటీలో అధికారులు కాంట్రక్టర్లతో కుమ్మక్కై భారీగా అవకతవకలకు పాల్పడుతున్నారని సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు జేబీ శ్రీధర్ మండిపడ్డారు. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఫుట్‌పాత్ పార్కింగ్ టైల్స్ నిర్మాణాలను పరిశీలించి పనులు పూర్తి కాకుండానే టైల్స్ పగలిపోవటంపై శ్రీధర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సీపీఐ అభివృద్ధికి ఏనాడూ అడ్డుకాదని ప్రజాధనంతో చేపడుతున్న పనులు నాణ్యత ప్రకారం చేపట్టాలని అధికారులకు, కాంట్రక్టర్లకు సూచించారు. పట్టణంలో జరుగుతున్న పనులు గమనిస్తే పైన పటారం లోన లొటారంలా ఉందని ఎద్దేవా చేశారు. నాసిరకంగా ఇసుక, టైల్స్ వాడటం వల్ల కొన్ని రోజులకే పగిలిపోతున్న పరిస్థితి నెలకొందన్నారు. అధికారం ఉంది కదా అని మా ఇష్టానుసారం చేస్తామంటే పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. బాపట్ల మున్సిపాలిటీలో అభివృద్ధి పేరుతో అనేక అవకతవకలు జరుగుతున్నాయని వాటిని ప్రజల ముందుంచేందుకు సీపీఐ క్షేత్ర స్థాయిలో పర్యటన చేస్తుందన్నారు. పట్టణంలో జరుగుతున్న మున్సిపాలిటీ పనులు రోడ్ల నిర్మాణం,డ్రైనేజీ నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వైద్యశాలలో డాక్టర్ల కొరత, కాంట్రాక్టర్లు చేస్తున్న నిర్మాణ పనులు, అంబులెన్స్ సౌకర్యం, రోగులకి ఇచ్చే ఆహారం నాణ్యత కొరతపై సిపిఐ చేస్తున్న పోరాటం అధికార పార్టీ నాయకులకు నిద్ర పట్టట్లేదన్నారు. గత రెండు నెలల క్రిందట ప్రారంభించిన సైడ్ కాలవల నిర్మాణంలో లోపం వల్ల ఏర్పడిన పగుళ్ళకి నిదర్శనమన్నారు. ఇంజనీరింగ్ ప్లాన్ పాటించకుండా స్వలాభం కోసం నాయకుడి ప్లాన్ అమలు చేస్తున్నారని తెలిపారు. సంవత్సరం క్రిందట నిర్మించిన అంబేద్కర్ మార్గనందు ఫుట్‌పాత్ పరిస్థితి దయనీయంగా మారిపోయిందని పార్కింగ్ టైల్స్ ఊడిపోయి కుంగిపోయి పగిలిపోయిన దృశ్యాలు కనపడుతున్నాయన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నాయకులు కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడమే కానీ అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు.

పోరాడి హక్కులు సాధించుకుందాం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

విశాలాంధ్ర - బాపట్ల : బీసీలకు అమలుపరచాల్సిన రిజర్వేషన్‌పై పోరాటాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గద్దె దిగి వస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. బాపట్ల సాయి ప్యాలెస్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బీసీ రౌండ్ టేబుల్ సమావేశం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వ సమయంలో చేసిన బీసీ కుల జనగణన ఇప్పుడు ఎందుకు చేయటం లేదని కేంద్రంలో తమ సంఘం ఎన్నో పోరాటాలతో ఒత్తిడి తెచ్చిందని స్పష్టం చేశారు. అదే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ లో జరిపించాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చెప్పటం శుభపరిణామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాలని సంకల్పిస్తే వాలంటరీ వ్యవస్థతో ఒక్కరోజులోనే బీసీ కులజనగణన చేసే సామర్థ్యం ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర రాజధానిలో పాదయాత్రతో రైతుల సమస్యలపై పోరాటం చేశామన్నారు. జంతర్ మంతర్ వద్ద ఎన్నో ధర్నాలు చేశామన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరి క్రాంతి కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి బీసీల చర్చ జరిపేందుకు రచ్చబండలు, పల్లెనిద్రల వేదిక చేసుకుని ఐక్య ఉద్యమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు జువ్వా శివరాం ప్రసాద్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు గుర్రం ద్వారక శ్రీను, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, యువ నాయకుడు కొల్లూరి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు మారం రవికుమార్, ఈడే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ కేఎల్ స్వరూప్ మృతి

- ఎంతోమంది క్రీడాకారుల్లో స్ఫూర్తినింపిన స్వరూప్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మారుమూల గ్రామంలో పుట్టి, క్రీడల పట్ల అమితాశక్తిని కనపరచడమే కాకుండా దివరాత్రులు క్రీడల కోసం సాధన చేసి వ్యాయామ అధ్యాపకుడిగా వేలమంది విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని నింపిన డాక్టర్ స్వరూప్ ఇక లేరు అనే వార్త క్రీడాకారులకు, క్రీడాభిమానులను తీవ్ర దిగ్భ్రాంతనికి గురిచేసింది. బాపట్ల ఆర్ట్స్ అండ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, వ్యాయామ అధ్యాపకులు, డాక్టర్ స్వరూప్ శనివారం అకాల మరణం బాపట్ల క్రీడాలోకానికి తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు. బాపట్ల మండలం మురుగంటపాడు గ్రామానికి చెందిన కేఎల్ స్వరూప్ చిన్ననాటి నుండే క్రీడలపై మక్కువతో ఎన్నో క్రీడా విభాగాలకు శిక్షణ కారకుడుగా పనిచేసి అనేకమంది విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కల్పించారని పలువురు కొనియాడారు. అదేవిధంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థిగా చదివి అదే కళాశాలలో వ్యాయామ అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్‌గా ,బాధ్యతలు నిర్వహించి ఇటీవల మాచర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై శనివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. స్వరూప్ మరణ వార్త విన్న వారందరూ కూడా క్రీడల పట్ల ఆయన అభిమానాన్ని ఔన్నత్యాన్ని కొనియాడుతూ ఆయన సేవలు కొనియాడారు.

దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మహోన్నతుడు నెహ్రూ

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భారతదేశంను అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి దశలో నడిపించడమే కాకుండా భవిష్య ప్రణాళికను రూపొందించగలిగిన నాయకుడిగా అనేకమందికి ఆదర్శప్రాయుడిగా నిలిచిన మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 59వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట అంజి బాబు ఘన నివాళులు అర్పించారు. శనివారం స్థానిక అంజుమన్ కమిటీ భవనము నందు గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు నివాళులర్పించి దేశం కోసం ఆయన చేసిన త్యాగనిరతిని కొనియాడుతూ ఆలోచన విధానాలకు మోడీ ప్రభుత్వం చరమగీతం పాడటం దురదృష్టకరమన్నారు. అదేవిధంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భీమా సంస్థను స్థాపించి నేడు అనేకమందికి నిలిచారని కొనియాడారు. నరేంద్ర మోడీ భీమా సంస్థను ప్రైవేట్ పరం చేస్తూ ప్రజా జీవన నాడిపై చావు దెబ్బ కొడుతుందని తెలియజేశారు. నెహ్రూ కుటుంబ సభ్యులు దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరుపేద పక్షాన యుద్ధం చేస్తే నేడు మోడీ ప్రభుత్వం నిరుపేదలను అష్ట కష్ట పాలు చేస్తూ జీవన విధానంపై పెను భారంను మోపుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట అంజిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు దోనేపూడి దేవరాజ్, దోనెపూడి రవిబాబు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు పటాన్ రాజేష్, మహిళా నాయకురాలు దండు రేణుక, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి శీలం సాగర్, సీనియర్ నాయకులు ఎస్వీఆర్ కుమార్, చింతా బాబురావు, కట్టా లాజర్, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలోని భర్తిపూడి గ్రామంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు టీడీపీ నియోజకర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాలుస్తూ పూలమాలలతో నరేంద్ర వర్మ కు ఘన స్వాగతం పలికారు. పేదల కోసం మంచినీరు రూ.5 వేలు అందిస్తున్నామన్నారు. నేను బ్రతికున్నంత కాలం ఈ పథకం అమలు చేస్తానని నరేంద్రవర్మ తెలిపారు. టీడీపీ అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని నరేంద్రవర్మ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల శివ, బాపట్ల నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు శ్రీనివాసరావు, ఇనగంటి గాంధీ, భర్తీపూడి గ్రామ సర్పంచ్ ఆ చంట అమరేష్, గుడిపూడి సర్పంచ్ హను మంజి, కారుమూరి నాగరాజు, గండూరి అప్పయ్య, కె. దిలీప్ కుమార్, యలవెల్లి వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'మహానాడు'లో పాల్గొన్న వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : రాజమండ్రిలో శనివారం నుంచి ప్రారంభమైన మహానాడు వేడుకకు బాపట్ల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ పార్టీ నేతలు హాజరైయ్యారు. వేగేశన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్‌తో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల నుంచి బస్సులు, కార్లతో వేగేశన పార్టీ క్యాడర్‌తో ర్యాలీగా మహానాడుకు వెళ్లారు. పార్లమెంట్ మహిళానాయకురాలు పల్లం సరోజని మహిళా క్యాడర్‌తో మహానాడులో పాల్గొన్నారు.

చిన్నారుల పుస్తక పఠనం

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం 20వ రోజు శనివారం నిర్వహించారు. చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా 17మంది విద్యార్థులు పుస్తక పఠనం చేశారు. గ్రంథపాలకుడు రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు జీవితగాథలు, సామాజిక అంశాలపై పుస్తకాలు చదివించి అవగాహన కల్పించారు. లైబ్రరీకి ఎక్కువ మంది పిల్లలు వచ్చేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు.

లైబ్రరీలో చదవడం మాకిష్టం

విశాలాంధ్ర - సంతమాగులూరు : సంతమాగులూరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం 20వ రోజు శనివారం నిర్వహించారు. చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా 31 మంది విద్యార్థులు పుస్తక పఠనం చేశారు. ఈసందర్భంగా గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు జీవితగాథలు, సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. లైబ్రరీకి ఎక్కువ మంది పిల్లలు వచ్చేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని ఆయన కోరారు.

ముమ్మరంగా శానిటేషన్ పనులు

విశాలాంధ్ర - సంతమాగులూరు : మండల ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో శనివారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈఓపీఆర్డీ ఆర్వీఎస్ ప్రసాదరావు పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. గత రెండు రోజుల క్రితం ఈదురు గాలుల ధాటికి ఆఫీసు ప్రాంగణంలో ఉన్న చెట్లు విరిగిపడగా.. వాటిని కార్మికులతో తొలగించి ప్రత్యేక వాహనంలో తరలించారు. దీంతో పాటు పరిసరాలలో పేరుకు పోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి, బ్లీచింగ్ చల్లించారు.

విద్యుత్ శాఖకు రూ.15లక్షల నష్టం

మండలంలో గాలివాన బీభత్సానికి విద్యుత్ శాఖకు అపార నష్టం సంభవించిందని విద్యుత్ ఏఈ దీపక్ రెడ్డి చెప్పారు. ఈదురుగాలులకు చెట్లు విరిగిపడటంతో వాటికి సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాలు కూలిపోయినట్లు తెలిపారు. సుమారు 90 పైగా స్తంభాలు పడిపోయి తీగలు తెగిపడ్డాయని చెప్పారు. రూ.15 లక్షలకుపైగా నష్టం వాటిల్లిందని ఏఈ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల మధ్య పడిన స్తంభాల స్థానంలో నూతనంగా ఏర్పాటు చేశారు. విద్యుత్ సిబ్బంది, ప్రైవేట్ కార్మికులతో కలిసి తీగలను చేసి సరఫరా పునరుద్ధరణ చేసినట్లు వివరించారు. శనివారం కూడా వ్యవసాయ పొలాల్లో ఉన్న విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేసే పనిలో నిమగ్నమైనట్లు ఏఈ పేర్కొన్నారు.

పోలీసులు కొట్టారు

చికిత్స పొందుతున్న బాధితుడి ఆరోపణ

విశాలాంధ్ర - మార్టూరు : పోలీసులు విచారణ పేరుతో కొట్టిన దెబ్బలతో బాధితుడు ఆస్పత్రి పాలైన సంఘటన మండలంలోని చిమ్మిరిబండ గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం చిమ్మిరి బండ గ్రామానికి చెందిన చిన్నగాని వెంకన్న తన నివాసంలో జరిగిన చోరీలో రూ. 43 వేలు చోరీ జరిగిందని చోరీకి పాల్పడిన వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఎస్సీ కులానికి చెందిన మురుగుల లక్ష్మయ్యగా పేర్కొంటూ వెంకన్న కుమారులు నవీన్,నాగేంద్ర ఈనెల 24వ తేదీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా ఎస్ఐ కమలాకర్ 25వ తేదీ రాత్రి లక్ష్మయ్య ను స్టేషన్‌కు పిలిపించి విచారించగా తాను దొంగతనం చేయలేదనిలక్ష్మయ్య ఎంత చెప్పినా వినకుండా బట్టలు ఊడదీసి ఏఎస్ఐ సైదా, రైటర్ సాయిలు తలకిందులుగా వేలాడదీసి విచక్షణ రహితంగా కొట్టారని బాధితుడు తెలిపాడు. తాను నేరం చేయనప్పటికీ పోలీసులు దెబ్బలు తట్టుకోలేక నేరం చేసినట్టు ఒప్పుకున్నానని దీంతో ఎస్ఐ కమలాకర్ రూ. 20వేలు వెంకన్న కుటుంబానికి ఇవ్వాలని లేకపోతే ఇప్పుడు ఇచ్చిన కోటింగ్ మరలా ఇస్తామని అన్నట్లు బాధితుడు పేర్కొన్నారు. హఠాత్తుగా అస్వస్థతకు గురైన లక్ష్మయ్యను 108 వారి సహాయంతో శనివారం సాయంత్రం 6 గంటలకు సమయంలో మార్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు బాధితుడు బంధువులు తెలిపారు.

ఎస్సై కమలాకర్ వివరణ : ఈ విషయంపై ఎస్ఐ కమలాకర్‌ను 'విశాలాంధ్ర' విలేకరి ఫోన్లో వివరణ అడగ్గా లక్ష్మయ్యకు కొట్టలేదని ఎలాంటి దెబ్బలు లేవని చేసిన చోరీ నుండి తప్పించుకోవడానికి నాటకాలు ఆడుతున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

గోలి కుమారి కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని ఈపురు పాలెం పంచాయతీ పరిధిలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ గోలి కుమారి, ఆనందరావుల కుమార్తె గోలి శ్రావణి(24) మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి వారి గృహానికి వచ్చి పరామర్శించి, దుఃఖితులైన వారిని ఓదార్చారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఒంగోలు బీసీ సెల్ అధ్యక్షుడు గోలి తిరుపతిరావు, గోలి వెంకట్రావు, గోలి అంజలి దేవి, మేడా వెంకట్రావు, బిట్రా శ్రీను, మాచర్ల ఆంజనేయులు, షేక్ మస్తాన్, కొసనం భాస్కర రావు, గోలి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

యర్రాకుల కుటుంబానికి 'ఆమంచి' పరామర్శ

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని గొల్లపాలెం సర్పంచ్ యర్రాకుల రామకృష్ణ తండ్రి రామయ్య ఇటీవల మృతిచెందగా... శనివారం పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ వారి కుటుంబాన్ని సందర్శించి రామయ్యకు నివాళులు అర్పించారు. వీరివెంట కటారి అప్పారావు, ముప్పాళ్ళ రాఘవయ్య, తోకల కృష్ణమోహన్, కొల్లా శ్రీహరి, జంగా అనిల్, ఆకుల హేమంత్, తిరుమలేశ్వరరావు, కొల్లా రామకృష్ణ, గోగుల పూర్ణ ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-అద్దంకి : ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని పలువురు ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అద్దంకి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రకుమార్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు నిరాహార దీక్షలను చేపట్టినట్లు తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, డిఏ ఎరియర్స్‌తో పాటు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. ఒప్పంద,పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీక రించాలని కోరారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, అద్దంకి తాలూకా అధ్యక్షులు ఆర్.అమర్‌నాథ్, కార్యదర్శి కె.చెంచయ్య సచివాలయ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'అన్నవరపు'కు ఘన సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల : నేషనల్ ధోబీ మహాసంఘ్ జాతీయ అధ్యక్షుడిగా అన్నవరపు నాగమల్లేశ్వరరావు ఎన్నికైన అనంతరం మొదటిసారిగా బాపట్ల వచ్చి ఆయనను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సాయి ప్యాలెస్ లో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసిన శంకరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్ చేతులు మీదగా అన్నవరపు నాగమల్లేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్ లో జరిగిన జాతీయ సమావేశంలో 20 రాష్ట్రాలకు చెందిన నేషనల్ ధోబి మహాసంగ్ ఆయా రాష్ట్రాల అధ్యక్షులు అందరూ కలిసి జాతీయ అధ్యక్షునిగా నాగమల్లేశ్వరరావును ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాకు చెందిన అన్నవరపు నాగమల్లేశ్వరరావుని ఏకగ్రీవముగా ఎన్నుకోవడం పై స్థానికులు అభినందనలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక జిల్లా యువజన అధ్యక్షులు కొల్లిపర వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల ఐక్యవేదిక బాపట్ల పట్టణ యువజన అధ్యక్షుడు ఉప్పలదిన్నె గోపీనాథ్, పున్నారావు తదితర రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.

సామాజిక అసమానతలను తొలగిపోవాలి

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని రావినూతలలో టైమ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక క్లీన్ అండ్ గ్రీన్ కమిటీ 3,4,5 వార్డులలో 4వ విడత 32 మరుగుదొడ్లను పేదలకు కట్టించారు. ఈ సందర్భంగా టైమ్స్ ఫౌండేషన్ ప్రతినిధి ఎన్ఆర్ఐ పూనాటి రవీంద్రబాబు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే ప్రాథమిక సూత్రాన్ని గుర్తుంచుకొని ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో పరిశుభ్రంతో జీవించాలని అప్పుడే సామాజిక సమానత్వాన్ని చూడగలుగుతామన్నారు. విద్యనభ్యసించే పేద వర్గాల్లో ఉన్న చిన్నారులకు ప్రత్యేక ట్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ విద్య యొక్క విలువను తెలుపుతూ సేవా కార్యక్రమాలను ఉపయోగించుకునేలా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంతో కలిసిమెలిసి ఉండి మానవ దృక్పథాన్ని చాటాలన్నారు. గ్రామంలోని ఆర్థికంగా వెనుకబడిన టువంటి వారి ఇంటింటికి మరుగుదొడ్ల కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. తన స్వగ్రామమైన రావినూతలలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఇప్పటివరకు రావినూతలలో మొత్తం 142 టాయిలెట్స్ నిర్మించడం జరిగిందని హైస్కూలు పూర్వ విద్యార్థులు బ్యాచ్‌ల వారీగా రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందించారని తెలిపారు ఈ కార్యక్రమంలో పూనాటి సుబ్బారావు, మోపర్తి వెంకట్రావు, కాండ్రు సుబ్బారావు, యలగాల శ్రీనివాసరావు ఉన్నారు.